


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నిజామాబాద్ కామారెడ్డి

శుక్రవారం 17 జనవరి 2025 | 5 పేజీలు




## గ్రామీణ వ్యాపారులకు శాపంగా
# మారిన మహాలక్ష్మి

**- వ్యాపారాలు లేక వేలవేల బోతున్న దుకాణాలు**

**- అద్దెలు చెల్లించలేని దీనస్థితి**





**సూర్య- బిక్కనూర్**

రాష్ట్ర ప్రభుత్వం 6 గ్యారంటీలలో భాగంగా మహిళలకు ఉచిత బస్ సౌకర్యం గ్రామీణ ప్రాంతాలలో వ్యాపారులకు శాపంగా మారింది. గ్రామీణ ప్రాంతాలతో పాటు మేజర్ గ్రామపంచాయతీలలో కిరాణా షాప్ లతో పాటు, వస్త్ర దుకాణాలు, మెడికల్ దుకాణాలలో ఆయా గ్రామాల వ్యాపారస్తులు వ్యాపారం కొనసాగిస్తూ జీవనం సాగిస్తున్నారు. కానీ ప్రభుత్వం 13 నెలల నుండి మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు రాష్ట్రంలో ఎక్కడికైనా ఉచిత బస్ సౌకర్యాన్ని కల్పించడంతో ఒక్కసారిగా గ్రామీణ ప్రాంతాలలో వ్యాపారాలు పూర్తిగా తగ్గుముఖం పట్టాయి. మహిళలు తమ అవసరాల కోసం ఉచిత బస్ సౌకర్యం ఉండడంతో కూరగాయల దగ్గర నుండి నిత్యవసర సరుకులు, బట్టలు, ఆసుపత్రి తో పాటు మెడికల్ సామాగ్రికి పట్టణ ప్రాంతాలకు వెళ్తుండడంతో గ్రామీణ ప్రాంతాలలో వ్యాపారస్తులకు గిరాకీలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా మండల కేంద్రంలో గతంలో వ్యాపారాలు జోరుగా కొనసాగేవి. మండల కేంద్రం గుండా ఉన్న పాత జాతీయ రహదారి విస్తీర్ణను కొందరు అప్పట్లో అడ్డుకోవడంతో నూతన జాతీయ రహదారి మండల కేంద్ర శివారు నుండి వెళ్లడంతో రవాణా సౌకర్యం తగ్గడంతో వ్యాపారాలు తగ్గుముఖం పట్టాయి. దీంతో గతంలో గంజ్ లో ఉన్న వ్యాపారస్తులు తమ వ్యాపార సముదాయాలను కొందరు వ్యాపారులు జిల్లా కేంద్రానికి తరలించగా, మరికొందరు తమ వ్యాపారాలను మూసి వేశారు. అప్పటివరకు జోరుగా కొనసాగిన వ్యాపారాలు అప్పటినుండి తగ్గుముఖం పట్టాయి. పట్టణాన్ని అభివృద్ధి చేస్తే వ్యాపారాలు పెరుగుతాయనే ఉద్దేశంతో గత ప్రభుత్వ హాయంలో పట్టణంలో రోడ్డు విస్తరణ పనులు చేపట్టి సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేయడంతో రోడ్డుకు ఇరువైపులా ఉన్న వ్యాపార సంస్థలు రోడ్డు విస్తరణలో కోల్పోవడంతో లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టి మళ్లీ షట్టర్లు నిర్మించుకోవడంతో భారాన్ని తగ్గించుకునేందుకు ఇంటి యజమానులు అద్దెలను పెంచడంతో వ్యాపారస్తులకు కష్టాలు మళ్లీ మొదలయ్యాయి. దీనికి తోడు మహాలక్ష్మి పథకం అమలు కావడంతో మహిళలు ప్రతి వస్తువు కోసం జిల్లా కేంద్రానికి, పక్కనే ఉన్న రామాయంపేట పట్టణానికి వెళ్తుండడంతో వ్యాపారాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. కేవలం వారాంతపు సంతా రోజైనా ఆదివారం మాత్రమే మోస్తరుగా వ్యాపారాలు నడుస్తున్నాయని, అది కూడా మండల కేంద్ర శివారులో ఉన్న వివిధ కంపెనీలలో పనిచేస్తున్న కార్మికులు (మిగతా 2లో)

## క్షేత్రస్థాయి పరిశీలనలో
# సమగ్ర వివరాలను సేకరించాలి

**- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమమంతు**

**- సిరికొండ, ధర్పల్లి మండలాల్లో ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియ తనిఖీ**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి క్షేత్రస్థాయి పరిశీలన సందర్భంగా సమగ్ర వివరాలను సేకరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సంబంధిత అధికారులకు, సర్వే బృందాలకు సూచించారు. సేకరించిన వివరాల ను వెంటదివెంట తప్పులు లేకుండా క్రమపద్ధతిలో రిజిస్టర్లలో నమోదు చేసుకోవాలని, తద్వారా డేటా ఎంట్రీ సమయంలో పొరపాట్లకు అవకాశం ఉండదని అన్నారు. సిరికొండ, ధర్పల్లి మండలాల్లోని ఆయా



గ్రామాలలో కలెక్టర్ గురువారం విస్తృతంగా పర్యటిస్తూ, అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియను నిర్వహిస్తున్న తీరును తనిఖీ చేశారు. పెద్దవాల్గోట్, సిరికొండ, మైలారం, దుబ్బాక, ధనంబండతండా తదితర గ్రామాలలో రైతు భరోసా, రేషన్ కార్డుల జారీ తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా నిర్వహిస్తున్న ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను నిశితంగా పరిశీలన జరిపారు. అర్హులైన లబ్ధిదారులను ఏ ప్రాతిపదికన గుర్తిస్తున్నారు, ఏయే అంశాలను పరిగణలోకి తీసుకుంటున్నారు, సేకరించిన అంశాలను రిజిస్టర్లలో క్రమపద్ధతిలో నమోదు చేస్తున్నారా? లేదా అని తనిఖీ చేసిన కలెక్టర్, అధికారులకు కీలక సూచనలు చేశారు. జిల్లా వ్యాప్తంగా ప్రతీ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో ఫీల్డ్ వెరిఫికేషన్ వేంగంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరిస్తూ సమగ్ర వివరాలను సేకరించాలని, ఆధార్ కార్డు, (మిగతా 2లో)

## వాహనదారులు రాంగ్ రూట్లో వెళ్లి 2లో
# తమ విలువైన ప్రాణాలను కోల్పోవద్దు

**- కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**సూర్య, లింగంపేట్**




# ముగ్గురు అంతర్ జిల్లా దొంగల అరెస్టు

**- 11 దొంగతనాలు..**

**4 లక్షల సొత్తు రికవరీ**

**- కామారెడ్డి ఏఎస్పీ**

**చైతన్య రెడ్డి**

**సూర్య కామారెడ్డి,క్రైమ్**

కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లో దొంగతనాలకు పాల్పడిన ముగ్గురు అంతర్ జిల్లాల దొంగలను పోలీసులు (మిగతా 2లో)



# గ్రామీణ వ్యాపారులకు శాపంగా మారిన మహాలక్ష్మి

**(మొదటి పేజీ తరువాయి)**

కొనుగోలు చేయడం వల్ల నెట్టుకొస్తున్నామని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఏ చిన్న శు భకార్యం జరిగిన గ్రామాలలో ఉండే వ్యాపారుల వద్ద పంట కాలం పాటు రైతులు ఉద్దెర వ్యాపారం చేసి పంట పండిన తర్వాత వ్యాపారస్తులకు డబ్బులు కట్టేవారు. ప్రస్తుతం ఆన్‌లైన్ వ్యాపారం జోరందుకోవడంతో వ్యాపారులకు మరిన్ని కష్టాలు వచ్చాయి. ఏది ఏమైనా ఒకప్పుడు పెద్ద ఎత్తున లావాదేవీలు జరిగిన బిక్కనూర్ పట్టణంలో వ్యాపారాలు పూర్తిగా సన్నగిల్లాయి..

**పూర్తిస్థాయిలో వ్యాపారం తగ్గింది**
**- వస్త్ర వ్యాపారి రమేష్**



గతంలో తనకు రెండు వస్త్ర వ్యాపారాలు ఉండేవని మండలంలోని చాలా గ్రామాల ప్రజలు తన వద్ద వస్త్రాలు కొనుగోలు చేసేవారని, తన వద్ద ఐదుగురు వ్యక్తులు ఉపాధి పొందే వారని, ప్రస్తుతం వస్త్రాలు కొనుగోలు చేయడానికి కామారెడ్డి, హైదరాబాద్ ప్రాంతాలకు వెళు తుండడంతో ఒక షాపును పూర్తిగా మూసివేశానని, తన వద్ద పనిచేసే ఐదుగురు ఉపాధి కోల్పోయారని, తాను కూడా గిరాకీలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని చెప్పారు.

**కిరణా షాప్ కు అద్దె కట్టడం కష్టంగా మారింది**
**వ్యాపారి లక్ష్మణ్**



తాను పట్టణంలో గత ఐదు సంవత్సరాల క్రితం కిరాణా షాపును అద్దె భవనంలో పెట్టానని, మొదట్లో కిరాణా వస్తువులు కొనుగోలు చేశారని, ప్రస్తుతం మండల కేంద్రంలో కిరాణా సామాను కొనుగోలు కొరకు మహిళలు జిల్లా కేంద్రానికి వెళ్తున్నారని, దీంతో షాపు అద్దె కట్టలేక మరోవైపు వేరే ఉపాధి అవకాశం లేకపోవడంతో అప్పులు చేసి అద్దెను చెల్లిస్తున్నానని కిరాణా వ్యాపారి లక్ష్మణ్ వాపోయాడు.

### వాహనదారులు రాంగ్ రూట్లో వెళ్లి

# తమ విలువైన ప్రాణాలను కోల్పోవద్దు

**సూర్య,లింగంపేట్**

వాహనదారులు రాంగ్ రూట్లో వెళ్లి తమ విలువైన ప్రాణాలు కోల్పోవద్దని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు.ఆయన గురువారం లింగంపేట్ మండల కేంద్రంలోని సామాజిక కార్యకర్త హైకోర్టు సీనియర్ అడ్వకేట్ మోహిన్ ఖాద్రి సహకారంతో మోహిని ఖాద్రి షాదిఖానలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ,పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు.ఆయన పోలీసు అధికారులతో కలిసి జ్యోతిని ప్రజ్వలించి రక్తదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువకులు రక్తదానం చేసిన ప్రాణదాతలుగా మారాలని పేర్కొన్నారు.రక్తదానం చేసిన యువకులను ఉద్యోగులను ఆయన అభినందించారు.సెల్ఫోన్ లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయవద్దన్నారు.మండల కేంద్రాన్ని రోల్ మాడల్ గా తీర్చిదిద్దేందుకు లింగంపేటను దత్తత తీసుకుంటున్నట్లు వెల్లడించారు.రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ మద్యం సేవించి రాంగ్ రూట్లో వెళ్ళవద్దని వాహనదారులకు సూచించారు. కారులో వెళ్తే సీట్ బెల్టు ధరించి, వాహనంపై వెళ్తే హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని పేర్కొన్నారు.సమాజంలో మార్పు వచ్చే విధంగా రోడ్డు భద్రత నియమాలు పాటించి ప్రమాదాలు జరగకుండా అవేర్నెస్ ప్రోగ్రాంలు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికార్లకు తెలిపారు. రక్తదానం చేసిన 122 మందికి ఆయన చేతుల మీదుగా హెల్మెట్లను అందజేశారు.రోడ్డు భద్రత నియమాలు సీట్ బెల్ట్ పెట్టుకోకపోవడం హెల్మెట్ ధరించక జరిగే ప్రమాదాల గురించి ఏఎస్పి నరసింహారెడ్డి మాట్లాడారు.ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న హైకోర్టు న్యాయవాది మోహిన్ ఖాద్రిని కలెక్టర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త హైకోర్టు సీనియర్ న్యాయవాది మోహిన్ అహ్మద్ ఖాద్రి,అడిషనల్ ఎస్పీ నర్సింహారెడ్డి,జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి,ఆర్డీవో ప్రభాకర్,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్,రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ రాజన్న,డీఎస్పీ శ్రీనివాసులు, ఎల్లారెడ్డి సిఐ రవీందర్ నాయక్,తహసిల్దార్ నరేందర్,లింగంపేట ఎస్సై సుధాకర్,వైద్యాధికారి హిమబిందు,మండల రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్లు రవిగౌడ్, బొల్లు శ్రీకాంత్, మండల కాంగ్రెస్ నాయకులు రక్త దాతలు ప్రజలు పాల్గొన్నారు.

# సంక్రాంతి'సందర్భంగా ప్రయాణికులకు ఆర్టీసీ నిలువు దోపిడీ.......!

### - మెదక్ నుంచి ఎల్లారెడ్డి కి 100 రూపాయలు టికెట్ కొట్టిన ఆర్టీసీ కండక్టర్........!

### - మెదక్ డిపో పల్లె వెలుగు బస్సు లో జరిగిన సంఘటన.....!

**సూర్య ఎల్లారెడ్డి,**

సాధారణ రోజులతో పోలిస్తే 50 శాతం అదనపు చార్జీల వసూలు సీటుకో రేటు చొప్పున వసూలు చేస్తున్న పల్లె వెలుగు తెలంగాణ ఆర్టీసీ స్పెషల్ బస్సుల్లోనూ చార్జీల బాదుడు కు కుర్రో మొర్రో అంటున్న ప్రయాణికులు, పండుగ వేళ వచ్చిందంటే ప్రయాణికులకు ఆర్టీసీ వారు మరి క్షవరం , తో పాటు గుండు చేసి పంపిస్తున్నారు. సంక్రాంతి పండుగ అయ్యాక కూడా ఊరెళ్లాలన ుకున్న వారికి తెలంగాణ ఆర్టీసీ బస్సులో నిలువు దోపిడీకి గురవుతున్నారు. ప్రయాణికులను కళ్ళ ముందు మోసం చేస్తున్నా కానీ ఏమీ అనలేక ప్రయాణికులు నెత్తినోరు బాదుకుంటున్నారు. ప్రయాణికుల గోడు ఎవరికి చెప్పుకోవాలలో అర్థం కాక ప్రయాణికుడు సూర్య మేజర్ న్యూస్ తో గోడు వెల్లబోసుకున్నాడు అందుకు నిదర్శనం ఎల్లారెడ్డికి చెందిన ఒక వ్యక్తి కుటుంబ సభ్యులతో గురువారం ఉదయం బోధన్ డిపో ఎక్స్ప్రెస్ బస్సు ఎల్లారెడ్డి లో ఎక్కారు. ఆ బస్సు లో మెదక్ వరకు కండక్టర్ 60 రూపాయల టికెట్ కొట్టాడు, తిరిగి సాయంత్రం ఎల్లారెడ్డి కి చేరుకోవాలని స్థానిక మెదక్ బస్టాండ్ లో పల్లె వెలుగు బస్సులో ఎక్కాడు ఎల్లారెడ్డి వరకు 100 రూపాయల టికెట్ కండక్టర్ ఇవ్వడంతో కంగుతిన్నాడు ప్రయాణికుడు పోయేటప్పుడు ఎక్స్ప్రెస్ బస్సు లో 60 రూపాయల టికెట్ తీసుకుంటే వచ్చేటప్పుడు పల్లె వెలుగులో 100 రూపాయల టికెట్ తీసుకోవడం ఇదేమిటని, సూపర్ లగ్జరీలో ఈ రేటు లేదని ప్రయాణికుడు కండక్టర్ ను ప్రశ్నించాడు. ఇది స్పెషల్ బస్సు అని 100 రూపాయలు టికెట్ ఇచ్చామని, ఆర్టీసీ అధికారులు తీసుకోమని చెప్పారని కండక్టర్ సమాధానం చెప్పారు. ప్రభుత్వ నిర్వాకం తో ఆర్టిసి దోపిడీకి హద్దే లేదా అంటున్నారు . ప్రభుత్వానికి లబ్ధి చేకూరుస్తున్నారా లేక వీళ్ళ జీతభత్యాలకి టికెట్లు పెంచి దోచుకుంటున్నారా అని అయోమయంలో ప్రయాణికులు అంటున్నారు, గత్యంతరం లేక బస్సులను ఆశ్రయిస్తున్న వారి ప్రయాణికుల జేబులు ఖాళీ అవుతున్నాయి. మరోవైపు ప్రయాణికులతో బస్సులు కిటకిటలాడి పోవడంతో అదనపు సర్వీసుల పేరుతో అందిన కాడికి ఆర్టీసీ వారు







దండుకుంటున్నారు. సీటుకో రేటు చొప్పున వసూలు చేస్తూ ప్రయాణికులకు సంక్రాంతి సంబరం లేకుండా చేస్తున్నారు. సాధారణ రోజులతో పోలిస్తే ప్రత్యేక సర్వీసుల పేరిట 50 శాతం చార్జీలను అదనంగా వసూలు చేస్తున్నారు. ఆర్టీసీ బస్సులు సరిపడా లేకపోవడంతో ఒక్కో బస్సులు రెండు బస్సులలో పట్టే జనాన్ని ఎక్కించుకుంటున్నారు. ఇదే అదనుగా భావించిన ఆర్టీసీ రెట్టింపు చార్జీలు ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. సాధారణ రోజుల్లో కేటగిరీని బట్టి రూ. నుంచి చార్జీలు వసూలు చేస్తున్నాయి. పెంచిన ధరలను చూసి మళ్ళీ ఎక్కద్దు బాబు ఆర్టీసీ బస్సు అని నెత్తినూరు బాదుకొని ప్రయాణికులు దిగే స్తున్నారు. ఆర్టీసీ బస్సు ల టికెట్ రేట్లు పెంచడం ఎంతవరకు సమంజసమని ప్రభుత్వానికే తెలియాలని ప్రయాణికులు అంటున్నారు.

# క్షేత్రస్థాయి పరిశీలనలో సమగ్ర వివరాలను సేకరించాలి

**(మొదటి పేజీ తరువాయి)**

ప్రజాపాలన దరఖాస్తులు, సామాజిక ఆర్థిక సర్వే వివరాలతో క్షేత్రస్థాయి పరిశీలన వివరాలను సరిచూసుకోవాలని అన్నారు. రైతు భరోసా పథకానికి సంబంధించి నలా కన్వర్షన్, భూసేకరణ, లే అవుట్, వ్యవసాయానికి యోగ్యంగా లేని భూములను సర్వే నెంబర్ల వారీగా పరిశీలించాలని, భూభారతి (ధరణి) పోర్టల్, గూగుల్ మ్యాప్ ల ఆధారంగా వాస్తవ వివరాలను నిర్ధారణ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. డిజిటల్ సంతకం ఉన్న పట్టా పాస్ బుక్కులకు సంబంధించి కూడా సదరు భూములలో పంటలు సాగు చేస్తున్నారా లేదా అన్నది క్రాప్ బుకింగ్ వివరాల ఆధారంగా పరిశీలన చేయాలన్నారు. వ్యాపార, వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్న భూములను క్షేత్రస్థాయిలో గుర్తించి పూర్తి వివరాలను నమోదు చేసుకోవాలని, వాటిని సంబంధిత పోర్టల్ లో అప్లోడ్ చేయాల్సి ఉంటుందని సూచించారు. కొత్త రేషన్ కార్డుల కోసం అర్హులైన కుటుంబాలను గుర్తించిన సమయంలో, పాత కార్డులో కుటుంబ సభ్యుల పేర్లు లేకుండా క్షుణ్ణంగా పరిశీలన జరపాలని అన్నారు. రేషన్ కార్డులలో పేర్ల తొలగింపుతో పాటు కొత్త పేర్లను చేర్చడం వంటివి కూడా చేయాల్సి ఉన్నందున దరఖాస్తుదారుని కుటుంబంలోని సభ్యులందరి వివరాలను సేకరించాలని కలెక్టర్ తెలిపారు. ఎలాంటి గందరగోళం, తప్పిదాలకు ఆస్కారం లేకుండా క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియను వేగవంతంగా చేపడుతూ, ఈ నెల 20వ తేదీ నాటికి అన్ని గ్రామాలలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఫీల్డ్ వెరిఫికేషన్ కు వెళ్ళడానికి ముందే ఆయా గ్రామాలలో చాటింపు ద్వారా ప్రజలకు ముందస్తు సమాచారం తెలియజేయాలని అన్నారు. అర్హుల జాబితాల రూపకల్పనలో ఏవైనా సందేహాలు ఉంటే అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని ఫీల్డ్ వెరిఫికేషన్ నిర్వహిస్తున్న బృందాలకు సూచించారు. క్షేత్ర స్థాయి పరిశీలన బృందాల పనితీరును మండల స్థాయిలో తహసీల్దార్లు, డివిజన్ స్థాయిలో ఆర్డీఓలు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, సిరికొండ మండల స్పెషల్ ఆఫీసర్ నాగూరావు, ఎంపీడీఓ మనోహర్ రెడ్డి, తహసీల్దార్ రవీందర్ తదితరులు ఉన్నారు.

# ముగ్గురు అంతర్ జిల్లా దొంగల అరెస్టు

**(మొదటి పేజీ తరువాయి)**

పట్టుకున్నట్లు కామారెడ్డి ఏఎస్పీ చైతన్య రెడ్డి తెలిపారు. గురువారం ఆమె కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు పాల్పడిన పలు చోరీల వివరాలను వెల్లడించారు. వివరాలలోకి వెళితే ఈ నెల 10 న కామారెడ్డి పట్టణంలోని అశోక్ నగర్ కాలనిలోని ఐదు గుళ్లలో జరిగిన దొంగతనంపై ఆలయ చైర్మన్ ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ చేపట్టగా గురువారం హౌసింగ్ బోర్డు కాలనీ వద్ద ముగ్గురు అనుమానితుల్ని పట్టుకుని విచారించారు. దీంతో కామారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో 5, దేవునిపల్లి పరిధిలో 3, భిక్కనూర్, రామారెడ్డి, నిజామాబాద్ జిల్లా ఎడపల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలో ఒక్కొక్కటి చొప్పున మొత్తం 11 దొంగతనాలు చేసినట్టు తేలిందని తెలిపారు. 11 కేసుల్లో కామారెడ్డి, దేవునిపల్లి, భిక్కనూర్ పీఎస్ పరిధిలో మూడు ఆలయాల్లో చోరీ కేసులున్నాయని తెలిపారు. కామారెడ్డి పట్టణానికి చెందిన నిమ్మలవోయిన సురేష్, నిజామాబాద్ జిల్లా డిచ్ పల్లి మండలం నడిపల్లి గ్రామానికి చెందిన రుద్రబోయిన గణేష్, ఎడపల్లి మండలం తాడెం గ్రామానికి చెందిన గాజుల శ్రీధర్ లను అరెస్ట్ చేసి, వారి నుండి 4 లక్షల విలువ చేసే మూడు గ్రాముల బంగారం, మూడు బైకులు, రెండు మైక్ సెట్లు, ఒక ఆటో, ఒక మేక, 7 జతల వెండి కండ్లు, ట్రాక్టర్ బ్యాటరీ, సెల్ ఫోన్ రికవరీ చేశామని పేర్కొన్నారు. నిందితులను రిమాండుకు తరలించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి, ఎస్సై శ్రీరామ్, సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికీ రేషన్ కార్డుల జారీ

**సూర్య- బిక్కనూర్**



అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు అందజేయడం జరుగుతుందని మండల ప్రత్యేక అధికారిని రజిత చెప్పారు. గురువారం మండల కేంద్రంలో కొనసాగుతున్న రేషన్ కార్డుల లబ్ధిదారుల సర్వే ప్రక్రియను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులను అందజేయడం జరుగుతుందని, సర్వే చేస్తున్న అధికారులు పకడ్బందీగా లబ్ధిదారులను గుర్తించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యనిర్వాహణాధికారి మహేష్ గౌడ్, సిబ్బంది బత్తుల భూషణం తదితరులు పాల్గొన్నారు.

### కిషన్ షాపింగ్ మాల్ అక్రమాలపై

# ప్రభుత్వానికి నివేదిక సమర్పించాం.......?

## - చర్యలే తరు వాయి విజిలెన్స్ ఎస్పి వెల్లడి

**సూర్య క్రైమ్ కామారెడ్డి**

పట్టణంలోని నిజాం సార్ చౌరస్తాలో ఉన్న కిసాన్ క్లాత్ షాపింగ్ మాల్ అక్రమ నిర్మాణం కలెక్టర్ వేసిన సీల్ ను తొలగించడం పలు అంశాలపై మున్సిపల్ విజిలెన్స్ అండ్ ఫోర్స్ మెంట్ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి ప్రభుత్వానికి సమగ్ర నివేదిక ఆధారాలతో సమర్పించడం జరిగిందని మున్సిపల్ విజిలెన్స్ ఎస్పి శ్రీనివాస రావు తెలిపారు. బుధవారం సూర్య జిల్లా ప్రతినిధి ఫోన్లో ఎస్పీ గారిని సంప్రదించగా పలు విషయాలు వెల్లడించారు. ఈ మేరకు గతంలోని విజిలెన్స్ అధికారులు కిసాన్ క్లాత్ షాపింగ్ మాల్ పొడవు వెడల్పు ఎత్తు కొలతలను తీసుకొని వెళ్లడం జరిగింది. షాపింగ్ మాల్ ను ఐఏఎస్ అధికారి తేజస్ నందలాల్ వేసిన సిల్ ను అక్రమంగా తొలగించిన విషయంపై పూర్తి ఆధారాలతో ఇక్కడనే పంచనామ చేసి మున్సిపల్ సిబ్బంది సమక్షంలో పంచనామ నిర్వహించి కిసాన్ షాపింగ్ మాల్ నిర్మాణం కోసం మున్సి పల్ నుంచి తీసుకున్న పర్మిషనుకు చట్ట వీరుద్ధంగా నిర్మించిన నిర్మాణాలపై మున్సిపల్ కమిషనర్ ను వివరణ కోరి కమిషనర్ మరియు సిబ్బంది పంచనామ నిర్వహిం చారు. కిసాన్ షాపింగ్ మాల్ నిర్మాణం కోసం తీసుకున్న అనుమతి నిర్మించిన విధానం హైకోర్టు ఆదేశించిన స్పందించని స్థానిక అధికార యంత్రా ఒగం పై పట్టణానికి చెందిన పౌరుడు, మాజీ సీనియర్ జర్నలిస్ట్ఇంజమూరి శ్రీనివాస్ విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులకు పెన్ డ్రైవ్ లో ఫోటోలు ఆధారాలు వీడియో క్లిప్ ల తో ఆధారాలను సేకరించి విజిలెన్స్ ఎస్పీ శ్రీనివాస్ రావు కు లిఖితపూర్వకంగా ఫోటోలు పెన్ డ్రైవ్ వీడియో క్లిప్పులు పెన్ డ్రైవ్ లో వేసి గతంలో అధికారులకు ఇచ్చిన ఫిర్యాదు కాపీలను ఆధారాలతో ఎస్పీ గారికి సమర్పించడం జరిగిందని ఫిర్యాదు దారుడు పేర్కొన్నారు. అంగ బలం అర్ధ బలం రాజకీయ అండతో చట్టాన్ని గౌరవించకుండా కిసాన్ క్లాత్ యజమాన్యం వ్యవహారిస్తుందని పలువురు విమర్శిస్తున్నారు. చట్టం ముందు అందరూ సమానులే అని చెప్పే అధికార యంత్రంగం కిసాన్ షాపింగ్ మాల్ వ్యవహారంలో చట్టాన్ని అతిక్రమించి నిర్వాహకులు ఎన్ని తప్పిదాలు చేసినా మున్సిపల్ కమిషనర్ పట్టించుకోవడం లేదని పట్టణ ప్రముఖులు విమర్శిస్తున్నారు.




**ప్రమాదం పొంచి ఉన్న పట్టించుకోవడం లేదు**

కామారెడ్డి కిసాన్ షాపింగ్ మాల్ ప్రమాదం పొంచి ఉన్న అధికారుల కు ఫిర్యాదులు వెళ్లిన పట్టించుకోకపోవడం పలు విమర్శలకు తావిస్తుంది. 26 .10. 2019లో అప్పటి కామారెడ్డి జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ తేజస్ నందలాల్ అక్రమంగా నిర్మించిన నిర్మాణాలకు సిల్ వేయడం జరిగింది. మునిసిపల్ కమిషనర్ సిబ్బంది వెళ్లి అనుమతి లేకుండా నిర్మించినటువంటి సెల్లార్ నడకతో పైకి వెళ్లే దారి లిఫ్ట్ కిందకి వెళ్లే దారిని లక్కతో సిల్ వేయడం జరిగింది. కిసాన్ క్లాత్ షాపింగ్ మాల్ యజమాన్యం హైకోర్టు ఉత్తర్వులు కానీ, ఉన్నతాధికారుల ఆదేశాలు కానీ, లేకుండానే 14 12 2019 నకిసాన్ షాపింగ్ మాల్ కు కలెక్టర్ వేసిన సిల్ ను తొలగించారు. అంతేకాకుండా లక్కతో వేసిన నాలుగు దారులను వాడుకంలోకి తీసుకురావడం జరిగింది. ఈ విషయంలో కిసాన్ క్లాత్ యజమాన్యం సిబ్బంది చట్టాన్ని అతిక్రమించారని వీరిపై వెంటనే చర్యలు తీసుకోవాలని అదే రోజు రాత్రి కామారెడ్డి పట్టణ పోలీసులకు సీనియర్ జర్నలిస్ట్ మాజీ ఇంజమూర్ శ్రీనివాస్ లిఖితపూర్వకంగా ఫోటోలతో పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది. అదేవిధంగా అదేవిధంగా మున్సిపల్ కమిషనర్ కు కూడా ఫిర్యాదు చేసిన ఎవరిపైన అధికార యంత్రాంగం చర్యలు తీసుకోలేదు. దీంతో 2022లో జిల్లాకు కొత్తగా వచ్చిన కలెక్టర్కు ఫిర్యాదు చేయడంతో అప్పటి మున్సిపల్ కమిషనర్ కామారెడ్డి పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేయడం జరిగింది. 19 10 2022న కేసు ఎఫ్ ఐ ఆర్ నెంబర్ 41/22నమోదు చేయడం జరిగింది. కేసు నమోదు చేయడానికి 33 నెలల తరువాత కమీషనర్ ఫిర్యాదు చేయడం పోలీసులు కేసు నమోదు చేయడం అంత జాప్యానికి గల కారణాలను అధికారులు శాస్త్రీయ దృక్పథంతో జరిగిన జాప్యంపై జిల్లా ఉన్నతాధికారులు గమనించాల్సి ఉందని ఫిర్యాదుదారుడు పేర్కొన్నారు. 33 నెలల తర్వాత కేసు నమోదు చేయడం అధికారుల చిత్తశుద్ధి ఇక్కడే తేట తెల్లం అవుతుందని ఫిర్యాదుదారుడు పేర్కొన్నారు. కిసాన్ క్లాత్ యజమాన్యం లోకల్ సిస్టం ను గుప్పిట్లో పెట్టుకుని గిప్టులు కూపన్లు ఎరవేసి చట్టాన్ని అతిక్రమించి వారి కి అవసరమైన విధంగా వ్యవహరిస్తున్న అధికార యంత్రాంగం స్పందించక వారికి సహకరించడం వల్లనే విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్పీ గారికి స్వయంగా కలిసి ఆధారాలతో సహా పెన్ డ్రైవ్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని ఫిర్యాదుదారుడు పేర్కొన్నారు. అంతేకాకుండా మరికొన్ని ఆధారాలను సేకరించి రిజిస్టర్ పోస్టు ద్వారా విజిలెన్స్ ఎస్ పి కి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.

## లబ్ధిదారులకు చెక్కుల పంపిణి చేసిన ఎమ్మెల్యే

**సూర్య, బోధన్**

నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను గురువారం ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పంపిణి చేశారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు పేద మహిళలకు పెళ్లి చేయడానికి భారం అవుతున్న సందర్భంగా అప్పట్లో బడ్జెట్ ప్రకారము పెళ్లి ఖర్చుల నిమిత్తం కొరకు 25 వేల రూపాయలు అందజేసే వాళ్ళమని, ఇప్పుడు ఉన్న బడ్జెట్ ప్రకారము లక్ష రూపాయలు పేద మహిళలకు పెళ్లి ఖర్చుల కొరకు ఇవ్వడం జరుగుతుంది. కెసిఆర్ ప్రభుత్వము తెలంగాణ రాష్ట్రం అప్పుల పాలు చేసిందని అయినా కూడా పేదింటి మహిళలకు పెళ్లి ఖర్చు కొరకు ఇలాంటి సాయం చేస్తున్నామని మరియు ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారము మహిళకు ఉచిత బస్సు ప్రయాణం మరియు ఉచిత విద్యుత్ అమలు చేస్తున్నామని చెప్పారు రెండు మూడు నెలల్లో సర్పంచ్ ఎలక్షన్లు ఎంపీటీసీ, జడ్పిటిసి మరియు మున్సిపల్ ఎలెక్షన్ కాంగ్రెస్ పార్టీ ఓటు వేసి గెలిపించుకోవాలని ఊరును మరియు మీ యొక్క పట్టణాన్ని అభివృద్ధి చేసుకోవాలని ఎమ్మెల్యే ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు ఈ యొక్క కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ పద్మ శరత్ రెడ్డి గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి తాహెర్ బిన్ హమ్దాన్ గడువు గంగాధర్ మున్సిపల్ కమిషనర్ వెంకట్ నారాయణ ఏసిపి శ్రీనివాస్ %ఎఱ% వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## ఉర్దూగర్ షాదీఖానాను పరిశీలించిన ఎమ్మెల్యే

**సూర్య, బోధన్**



నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలో ఉర్దూగర్ షాదీకాను పరిశీలించిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి. ఉర్దూగర్ కబ్జాకు గురవుతుందని ఎమ్మెల్యేకు ఉర్దూగర్ కమిటీ సభ్యులు వెల్లడించారు. గత ప్రభుత్వంలో బోధన్ ఎమ్మెల్యే షకీల్ ఉర్దూగర్ పట్టించుకోలేదని కబ్జాకు గురవడం జరిగిందని ఉర్దూగర్ కమిటీ సభ్యులు సంబంధించిన వ్యక్తులు దాన్ని కబ్జకు గురి కాకుండా కాపాడడం జరిగిం దని ఎమ్మెల్యేకు వెల్లడించారు. పేద మహిళలకు పెళ్లి చేయాలంటే ఇబ్బంది అవుతుందని అప్పటి ప్రభుత్వం ఈ షాదీకానీ కట్టించిందన్నారు. దీన్ని కూడా కబ్జా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వారి పైన క్రిమినల్ కేసు పెడతామని ఎమ్మెల్యే హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లా డి ఉర్దూగర్ షాదీఖానాకు 50 లక్షల రూపాయలు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు.

## ఎమ్మెల్యే ను కలిసిన బిజెపి నాయకులు

**సూర్య- బిక్కనూర్**



ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డిని గురువారం మండలం లోని రామేశ్వర్ పల్లి బిజెపి నాయకులు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.. ఈ సందర్భంగా బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు రెడ్డిగారి రమేష్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు నరేందర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, విలాస్, ఏక్ నాథ్, బాల్ లింగం గ్రామ పార్టీ కార్యకర్తలు ఉన్నారు .

## రేషన్ కార్డుల సర్వేను పరిశీలించిన ఎంపీడీవో..

**సూర్య రాజంపేట**



రాజంపేట మండల కేంద్రంలో కొనసాగుతున్న రేషన్ కార్డుల సర్వేను మండల ఎంపీడీఓ రఘు రామ్ గురువారం పరిశీలించారు. రేషన్ కార్డుల కోసం పంచాయతీ సిబ్బంది సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ సర్వే ప్రక్రియను పర్యవేక్షించి, సిబ్బందికి పలు సలహాలు, సూచనలు అందజేశారు. కుటుంబ సభ్యుల పూర్తి వివరాలు సేకరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి అశోక్, సిబ్బంది పాల్గొన్నారు..

## సాగుకు యోగ్యంగా లేని భూములను పరిశీలించాలి

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**సూర్య, కామారెడ్డి బ్యూరో**



సాగుకు యోగ్యంగా లేని భూములను పరిశీలించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం తాడ్వాయి మండల కేంద్రంలోని సర్వే నెంబర్ 107 లోని భూములను అధికారులతో కలిసి పరిశీలించారు. సాగుకు యోగ్యంగా లేని భూముల వివరాలకై క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి వివరాలు సమర్పించాలని ప్రభుత్వం ఆదేశించిన మేరకు అధికారులు క్షేత్ర స్థాయిలోని భూములను పరిశీలించడం జరుగుతున్నదని తెలిపారు. గత రికార్డుల ఆధారంగా వ్యవసాయానికి అనువుగా లేని భూముల వివరాలు ఈ నెల 20 లోగా పరిశీలన బృందాలు పరిశీలిస్తారని తెలిపారు. ఆయా క్షేత్ర స్థాయిలో పరిశీలన బృందాల పనితీరును మండల స్థాయిలో తహసీల్దార్లు, డివిజన్ స్థాయిలో ఆర్డీఓ లు పర్యవేక్షణ చేస్తారని తెలిపారు. ఈ పరిశీలనలో ఆర్డీఓ రంగనాథ్ రావు, తహసీల్దార్ రహీముద్దీన్, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డుల సర్వే, ఇందిరమ్మ ఇండ్ల సర్వే పక్కాగా నిర్వహించాలి

**- అదనపు కలెక్టర్ వి. విక్టర్**

**సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



రేషన్ కార్డుల సర్వే, ఇందిరమ్మ ఇండ్ల సర్వే పక్కాగా నిర్వహిం చాలని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్ అన్నారు. గురువారం దోమకొండ మండలం చిత్తమాన్ పల్లి, బీబీపెట్ మండలం తుజల్పూర్ గ్రామాలలో రేషన్ కార్డుల సర్వే, ఇందిరమ్మ ఇండ్ల సర్వే ల తీరును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిజమైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా సర్వే పనులు చేపట్టాలని అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సర్వే పనులు కొనసాగించాలని తెలిపారు. అదనపు కలెక్టర్ వెంట రెవిన్యూ, పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘ క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



బాన్సువాడ పట్టణంలోని మార్కండేయ మందిరంలో గురువారం పద్మశాలి సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్ పద్మశాలి సంఘ నూతన క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ, రాజయ్య, రాష్ట్ర సంఘ కార్యదర్శి గొంట్యాల బాలకృష్ణ, శ్రీనివాస్, నరహరి, కాశీనాథ్, వెంకటేష్, అనిల్, మహిళ అధ్యక్షురాలు విజయలక్ష్మి, లత, రేఖ, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్ పనులు ప్రారంభం

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని పోతాయిపల్లి గ్రామంలో గురువారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారగౌడ్ సిసి రోడ్డు పనులు ప్రారంభించారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ ఆదేశానుసారం ఎన్ఆర్ ఈజీఎస్ నిధుల నుండి 5 లక్షల రూపాయల వ్యయంతో సిసి రోడ్డు పనులు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ అద్యక్షుడు సుప్పాల రాజు,సోషల్ మీడియా కోఆర్డినేటర్ నగేష్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దశరథ్ నాయక్,గ్రామ కాంగ్రెస్ నాయకులు సంద బాలయ్య,అల్లూరి గౌడ్,మాజీ సర్పంచ్ మల్లయ్య,శంకర్,శివలాల్ గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# TUCI మహా సభలు విజయవంతం చేయాలి

**సూర్య, బోధన్ -**
నిజామాబాద్ జిల్లా బోధన్ జనవరి 19న జరిగే తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకుల 2025 జనవరి 19వ తేదీన మహబూబాబాద్ జిల్లాలోని పెరాల కట్టయ్య భవన్ లో జరిగే తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ తెలంగాణ రాష్ట్ర 2వ మహాసభలకు అధిక సంఖ్యలో తరలి వెళ్లి విజయవంతం చేయాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు బి మల్లేష్ పిలుపునిచ్చారు. గురువారం నాడు బోధన్ పట్టణంలోని పాన్ గల్లీలో తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ 2వ మహాసబలకు సంబంధించిన గోడ ప్రతులను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా బి. మల్లేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 17 మున్సిపల్ కార్పొరేషన్లు 129 మున్సిపాలిటీలలో సుమారు 60,000 మంది కాంట్రాక్టు/



ఔట్సోర్సింగ్ కార్మికులు పనిచేస్తున్నారని వారికి కనీస వేతనాలు సకాలంలో రాక అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, 2016లో దేశ అత్యున్నతమైన న్యాయస్థానము సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తీర్పునిచ్చినప్పటికీ దాన్ని కేంద్రంలో మూడుసార్లు అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం,రాష్ట్రంలో పది సంవత్సరాలు పరిపాలన చేసిన బీ ఆర్ ఎస్ ప్రభుత్వం, ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా అమలు చేయడం లేదని తీవ్రంగా తీయబట్టారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ రెగ్యులరైజేషన్ చేసి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికుల నుండి ఇక్కడ చేసిన పీఎఫ్ ఈఎస్ఐ సకాలంలో చెల్లించకపోవడంతో కార్మికులకు రావాల్సిన బెనిఫిట్లను పొందలేకపోతున్నారని వీటన్నింటి గురించి మహాసభలో చర్చించి, భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందించుకొని ముందుకు పోవలసి ఉంటుందని కావున 19న జరిగే మహాసభకు అధిక సంఖ్యలో కార్మికులు తరలిరావాలని బి. మల్లేష్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బి మల్లేష్ తో పాటు, అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి జి. సీతారాం, మున్సిపల్ కార్మికులు బుర్రోళ్ళ గంగా రామ్, కొండలవాడి గంగామణి, టీ. లాలయ్య, బి. పోషవ్వ, చిన్న గంగవ్వ, డి. సావిత్రి, బాయవ్వగారి పోచవ్వ, లక్ష్మి పాల్గొన్నారు.

## హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర సీఈఓను కలిసిన డిసిసిబి డైరెక్టర్

**సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




కామారెడ్డి జిల్లా బీర్కూరు మండలంలోని దామరంచ సొసైటీ చైర్మన్, డిసిసిబి డైరెక్టర్ కమలాకర్ రెడ్డి గురువారం హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర కోపరేటివ్ బ్యాంక్ సీఈఓ ను దేవేందర్ శ్యామ్ ను సిమ్లాలోని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిసిసిబి డైరెక్టర్ కమలాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇతర రాష్ట్రాలలో కోపరేటివ్ బ్యాంకుల పనితీరు విధి విధానాలను తెలుసుకోవడానికి జిల్లా డిసిసిబి ఉపాధ్యక్షులు, డైరెక్టర్‌తో కలిసి వారం రోజులపాటు ఆయా రాష్ట్రాల్లో కోపరేటివ్ బ్యాంకుల పనితీరుపై శిక్షణ కార్యక్రమానికి వచ్చినట్లు వారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నందున రైతంగాని మరింత బలోపేతం చేయడానికి ఈ పర్యటన ఎంతో దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో గాంధారి సొసైటీ చైర్మన్, డిసిసిబి డైరెక్టర్ సాయికుమార్, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## పసుపు బోర్డు అధ్యక్షున్ని కలిసిన బీజేపి నాయకులు

**సూర్య మాక్లూర్**



జాతీయ పసుపు బోర్డు అధ్యక్షుడు పల్లే గంగారెడ్డిని మాక్లూర్ మండల బీజేపి నాయకులు వారి స్వగృహంలో గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.అలాగే పసుపు రైతుల కళను సాకారం చేసిన ఎంపీ ధర్మపురి అర్వింద్ కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పీర్ సింగ్,మాజీ మండల అధ్యక్షుడు సురేశ్ నాయక్,మాజీ ఎంపీటీసీ ఒడ్డెన్న,నర్సగౌడ్,ప్రవీణ్,ప్రళయ్ తేజ్ పాల్గొన్నారు.

## బడి బయటి విద్యార్థుల గుర్తింపు సర్వే

**సూర్య నాగిరెడ్డి పేట్**



బడి బయటి పిల్లలను గుర్తించేందుకు సర్వే చేపడుతున్నారు. ఇందులో భాగంగా క్లస్టర్ రిసోర్స్ పర్సన్ రాజయ్య, కృష్ణ స్వామి, లు గురువారం మండలంలోని మెల్లెకుంట తండా గ్రామంలో సర్వే చేపట్టారు.ఏడో తరగతి పూర్తి చేసుకుని బడి బయట ఉన్న విద్యార్థిని లకావత్ సంధ్య ను గుర్తించారు. వారి తల్లిదండ్రులతో మాట్లాడి బడికి పంపించాలని సూచించారు. బడి బయట పిల్లలందరినీ తల్లిదండ్రులు పాఠశాలకు పంపించాలని సూచించినట్లు రాజయ్య తెలిపారు.

## సిద్ధిరామేశ్వరాలయంలో శివ స్వాముల మాలధారణ

**సూర్య- బిక్కనూరు**



మండల కేంద్ర శివారులోని దక్షిణ కాశిగా పిలవబడే శ్రీ సిద్ధిరామేశ్వరాలయంలో గురువారం శివ స్వాములు మాలాధారణ స్వీకరించారు. ఆలయ ప్రధాన అర్చకులు కొడకండ్ల రామగిరి శర్మ ఆధ్వర్యంలో శివ మాల ధారణ చేశారు. మొదటగా ఆలయంలో శివలింగానికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివ మాల ధారణ శివరాత్రి వరకు కొనసాగుతుందని భక్తులు చెప్పారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం శివ నామస్మరణతో మార్మోగింది. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, శివ మాలదారులు పాల్గొన్నారు.

## మాల్ తుమ్మెద పాలిటెక్నిక్ కళాశాలను తరలించొద్దని డైరెక్టర్ కు వినతి

**సూర్య నాగిరెడ్డి పేట్**



నాగిరెడ్డిపేట్ మండలంలోని మాల్ తుమ్మెద వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశా లను ఇక్కడి నుంచి తరలించొద్దని స్థానిక మాజీ జడ్పి టిసి మనోహర్ రెడ్డి గురువారం రాజేంద్ర నగర్ లోని రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్లానింగ్ అండ్ మానిటరింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎం. మల్లారెడ్డి కి వినతి పత్రాన్ని అందజేశారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం 2015 లో మాల్ తుమ్మెదలో వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలను మంజూరు చేసిందని ఆయన తెలిపారు, ఈ కళాశాలకు కోట్లాది రూపాయలు వెచ్చించి అధునాతన భవనాన్ని నిర్మించినప్పటికీ కళాశాలలో విద్యార్థుల కొరత ఉందన్న సాకుతో ఈ కళాశాలను ఇక్కడి నుంచి తరలించే ప్రయత్నం జరుగుతుందని దీనిని వెంటనే విరమించుకోవాలని ఆయన వినతి పత్రంలో కోరారు. ఇప్పటికే మాల్ తుమ్మెద పాలిటెక్నిక్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు సిద్దిపేట జిల్లాలోని తోర్నాల వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలకు తరలించారని ఆయన తెలిపారు. మాల్ తుమ్మెద పాలిటెక్నిక్ కళాశాల ఇక్కడ నుంచి తరలిస్తే , గ్రామీణ ప్రాంత విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆయన వినతి పత్రంలో పేర్కొన్నారు. కళాశాలను ఇక్కడి నుంచి తరలించే ప్రయత్నాన్ని వెంటనే విరమించుకోవాలని ఆయన కోరారు.

## తపాలా సేవలను ప్రజలకు అందేలా చూడాలి

**- ఉమ్మడి జిల్లా పోస్టల్ సూపర్డెంట్ జనార్దన్ రెడ్డి**

**సూర్య,లింగంపేట్**

తపాలా సేవలను ప్రజలకు మరింత చేరువ అయ్యేలా చూడాలని ఉమ్మడి నిజామాబాద్ జిల్లా పోస్టల్ సీనియర్ సూపరింటెండెంట్ జనార్ధన్ రెడ్డి బ్రాంచి పోస్ట్ మాస్టర్ లకు సూచించారు.ఆయన గురువారం లింగంపేట్ మండల కేంద్రంలోని ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ గ్రామీణ తపాలా జీవిత బీమా,పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ ఖాతాలు,ఐపిపిబి ద్వారా డిబిపి సదుపాయంతో ఖాతాలు ప్రజల్లోకి విస్తృతంగా ప్రచారం చేసి ప్రజలకు దోహద పడేలా తపాలా సేవలు అందించాలని తెలిపారు.కేవలం 200 రూపాయలకే బ్యాంకు ఖాతాలు 100 రూపాయలతో చిన్న మొత్తాల పొదుపు (ఆర్ డి) ఖాతాలు తమ బ్రాంచి పరిధిలోని గ్రామ ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. ప్రజల ఆర్థిక స్వావలంబనకు తోడ్పడేవిధంగా పెన్షన్లు,ఉపాధి హామీ పథకం డబ్బుల చెల్లింపు లో సమస్యలు తలెత్తకుండ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి తపాలా ఇన్స్పెక్టర్ సుజిత్ కుమార్,పోస్టల్ పేమెంట్ బ్యాంక్ మేనేజర్ పవన్ రెడ్డి,మెయిల్ ఓవర్ సీయర్ మహబూబ్ రెడ్డి,లింగంపేట సబ్ పోస్ట్ మాస్టర్ సూర్య కాంత్,బిపిఎంలు లింగం,నితిన్,వినోద్, రమ్య తదితరులు పాల్గొన్నారు.



## మద్యం సేవించి వాహనాలు నడిపిన వారికి 18 మందికి జైలు శిక్ష

**సూర్య ఇందూర్ :**
నిజామాబాద్ ఇంచార్జీ పోలీస్ కమీషనర్ సి. హెచ్. సింధూశర్మ, ఐ.పి.యస్ఆదేశానుసారంగా నిజామాబాద్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలలో వాహనాదారులు మద్యం త్రాగి వాహనాలునడుపడం వలన వారికి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా మంగళవారం నాడు నిజామాబాద్ డివిజన్ పరిధి లోని పోలీస్ స్టేషన్ పరిధిలలో పలు పోలీస్ స్టేషన్ల వారిగా పట్టుబడిన వారికి సంబంధింత పోలీస్ స్టేషన్ అధికారులు కౌన్సిలింగ్ నిర్వహించి వారి ని నేడు జిల్లా కోర్టులో హాజరు పర్చగా వారికి స్పెషల్ జుడిషియల్ 2వ క్లాస్ మెజిస్ట్రేటు నూర్జహన్ బేగం 18 మందికి శిక్షలు విధించడం జరిగింది.

## రేషన్ కార్డుల సర్వేను తనిఖీ చేసిన శిక్షణ కలెక్టర్

**సూర్య మాక్లూర్**



రేషన్ కార్డు,ఇందిరమ్మ ఇండ్ల సర్వేను శిక్షణ కలెక్టర్ సంకేత్ కుమార్ గురువారం తనిఖీ చేశారు. మండలం లోని బొంకన్ పల్లి గ్రామంలో రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్దిదారుల ఆధారంగా సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.అదే విధంగా ఇందిరమ్మ ఇండ్ల సర్వేను కూడా త్వరగా పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో శిక్షణ కలెక్టర్ వెంబడి మండల ప్రత్యేక అధికారి ముత్తెన్న,మండల పంచాయతీ అధికారి శ్రీనివాస్,గ్రామ కార్యదర్శి రాధిక,తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరికీ జైలు

**సూర్య మాక్లూర్**
మండల పరిధిలో మద్యం సేవించి వాహనం నడిపిన ఇద్దరు వ్యక్తులలో ఒక్కరికీ రెండు రోజులు,మరొకరికి ఒక్కరోజు జైల్ శిక్ష విధిస్తూ న్యాయ మూర్తి శ్రీమతి నుర్జన్ బేగం తీర్పు చెప్పినట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు. మద్యం సేవించి ఎవరైనా వాహనాలు నడిపితే జైల్ శిక్షతో పాటు జరిమానాలు తప్పవని హెచ్చరించారు.

## మత్తడి పోచమ్మ ఆలయ అభివృద్ధికి పది లక్షల విరాళం అందజేసిన హైకోర్టు అడ్వకేట్

**సూర్య,లింగంపేట్**



మత్తడి పోచమ్మ ఆలయ అభివృద్ధికి హైకోర్టు సీనియర్ అడ్వకేట్ మోహిన్ ఖాద్రి గురువారం 10 లక్షల రూపాయలను అందజేశారు.మత్తడి పోచమ్మ ఆలయ కమిటీ అధ్యక్షులు పోతగౌని శంకర్ గౌడ్,ఆలయ కమిటీ సభ్యులు మోహిన్ ఖాద్రిని అడుగగానే పదులక్షలు ఇవ్వడంపై వారు సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ కులాల కతీతంగా మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో సేవా కార్యక్రమాలు బోర్లు వేయించడం, పింఛన్లు అందించడం,పేద విద్యార్థులకు హార్థిక ప్రోత్సాహ కాలు అందించడం చేస్తున్న మోహిన్ ఖాద్రిది చాలా గొప్ప మనసు అన్నారు.డబ్బును చాలామంది సంపాదిస్తారని సేవాగుణం కొందరికి మాత్ర మే ఉంటుందని అందులో ఒకరు మోహిన్ ఖాద్రి అని పేర్కొన్నారు .ఆయనను మత్తడి పోచమ్మ ఆలయ కమిటీ సభ్యులు షాలువతో ఘనంగా సన్మానించారు.

## ఎయిడ్స్ వ్యాధి నివారణపై అవగాహన సదస్సు

**సూర్య-బిక్కనుర్**



మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామంలో గురువారం హార్డ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధి నివారణపై అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎన్ఎం హేమలత మాట్లాడుతూ హెచ్ఐ వి, ఎయిడ్స్ వ్యాధి నివారణకు వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో యువ తకు పెద్ద ఎత్తున అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు, వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని, వ్యాధి నివారణ కోసం హార్డ్ స్వచ్ఛంద సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. అలాగే కిషోర బాలికలకు వారిలో వచ్చే మార్పులపై అవగాహన కల్పించారు. కిశోర బాలికలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ కార్య క్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి లక్ష్మి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు కోడూరి సాయ గౌడ్, హార్డ్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు రాణి, శ్రీవిద్య, అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డును పునర్ నిర్మించాలి

**- TUCI డిమాండ్**

**సూర్య నిజామాబాద్ రూరల్**

ట్రేడ్ యూనియన్స్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయుసీఐ) జిల్లా కార్యవర్గ సమావేశం శ్రామిక భవన్, కోటగల్లిలో జరిగింది. ఈ సమావేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలు, కార్మికుల కర్తవ్యాలపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా టీయుసీఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వనమాల కృష్ణ, కే. సూర్యం లు మాట్లాడుతూ...లి కార్మిక వర్గానికి అందుతున్న వేతనాలతో వారి జీవనం కష్టంగా మారిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డును అన్ని కార్మిక సంఘాల ప్రాతినిధ్యంతో భర్తీ చేయాల్సింది పోయి, కేవలం ప్రభుత్వ అనుకూల ఒక సంఘంకే ప్రాతినిధ్యం ఇవ్వడం కార్మికులకు ద్రోహం చేయడమే అవుతుందన్నారు. మినిమం వేజెస్ అడ్వైజరీ




బోర్డును వెంటనే పునర్ నిర్మించాలని డిమాండ్ చేశారు. అసంఘటిత రంగాలైన ఆటో, మోటారు, హమాలి రంగ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. మోడీ ప్రభుత్వం కార్మిక అనుకూల చట్టాలను రద్దుచేసి, కార్పొరేట్ కంపెనీల అనుకూల చట్టాలను తీసుకొస్తుందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయకుండా, శ్రమదోపిడికి పాల్పడుతున్నదన్నారు. అన్ని రంగాల కార్మికులకు శాస్త్రీయంగా వేతనాలను నిర్ణయించి, అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులకు వెంటనే కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. నిజ జీవితాలకు సరిపడా కనీస వేతనాలు, సామాజిక భద్రత %�G% పని గంటల తగ్గింపుకై, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులరైజ్ ఉద్యమించాలన్నారు. ఈ ప్రెస్ మీట్ లో %ఖజ×% రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.నరేందర్, జిల్లా అధ్యక్షులు ఎం.ముత్తన్న, జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.సుధాకర్, జిల్లా ఉపాధ్యక్షులు డి.రాజేశ్వర్, ఎం.వెంకన్న జిల్లా సహాయ కార్యదర్శి బీ.మల్లేష్, జిల్లా నాయకులు రవి, కిషన్, సత్యక్క, లక్ష్మణ్, మురళి, బి.లక్ష్మణ్, సాయరెడ్డి, కిరణ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి క్రికెట్ పోటీల్లో ద్వితీయ బహుమతి గెలిచిన జప్తి జాన్కంపల్లి

**- షీల్డ్ ను గ్రామపంచాయతీ కార్యాలయంలో అందజేత**

**సూర్య నాగిరెడ్డిపేట్**



సంక్రాంతి పండుగ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ పోటీలలో మండలంలోని జప్తి జాన్కంపల్లి క్రికెట్ టీం రెండవ బహుమతిని గెలుచుకున్నట్లు జప్తి జాన్కంపల్లి గ్రామ క్రికెట్ క్రీడాకారులు తెలిపారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ పోటీలలో పోచారం టీం మొదటి బహుమతిని గెలుపొందగా ద్వితీయ బహుమతి జప్తి జాన్కంపల్లి టీం గెలుపొందగా 5555 రూపాయల నగదు బహుమతి తో పాటు షీల్డ్ ను బహూకరించారు. క్రికెట్ టోర్నమెంట్ లో రెండవ బహుమతి సాధించిన జప్తి జాన్కంపల్లి టీం క్రీడాకారులు తాము పొందిన షీల్డ్ ను గురువారం గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి శంకర్ కు అందజేశారు. ఈ సందర్భంగా రెండవ బహుమతి పొందిన క్రీడాకారులను గ్రామస్తులు పంచాయతీ కార్యదర్శి శంకర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కారోబార్ పోచయ్య, క్రీడాకారులు పాల్గొన్నారు.

## కళాశాల ప్రిన్సిపాల్ ఔదార్యం

**సూర్య బాల్కొండ**



బాల్కొండ ప్రభుత్వం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మొహమ్మద్ రాజీయుద్దిన్ అస్లాం గురువారం విద్యార్థుల కోసం అట సామాగ్రిని తన సొంత ఖర్చులతో అందించారు, గేమ్స్ డే దృష్టిలో ఉంచుకొని విద్యార్థిని విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా ఆట సామాగ్రిని బహుకరించినట్లు ప్రిన్సిపల్ తెలిపారు క్యారం బోర్డు, క్రికెట్ కిట్స్, వాలీబాల్, ఫుట్బాల్, షటిల్స్, కక్స్, వాలీబాల్ నెట్, తదితర సామాగ్రి అందించారు.

## అత్యవసర సమయం లో రక్తదానం చేసిన చెన్నోజీ శ్రీనివాస్

**సూర్య కామారెడ్డి**



కామారెడ్డి పట్నం కామారెడ్డి పట్టణంలోని ఆసుపత్రిలో రక్తహీనతతో చికిత్స పొందుతున్న మంజులాని పేషంట్ కి బి పాజిటివ్ రక్తం అవసరం కావడంతో పేషంట్ కుటుంబ సభ్యులు కామారెడ్డి జిల్లా కలెక్టర్ సేవా సమితి నిర్వాహకులను సంప్రదించాక ఒక్క ఫోన్ కాల్ తో వెంటనే స్పందించి కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన బిజెపి సీనియర్ నాయకుడు శ్రీనివాస్ ప్రాణానికి కాపాడాలని ఉద్దేశంతో వెంటనే వచ్చి రక్తం ఇవ్వడం జరిగింది అని వార్తలు తెలిపారు. సేవా సమితి సేవా సమితి నిర్వాహకులు మళ్లీ రక్తం వస్తుందని ప్రాణం తిరిగి రాదని వారన్నారు మనము చేసే రక్తదానం వలన వెలకట్టలేని విలువైన ప్రాణం రక్షించబడుతుంది యువత మానవత్వంతో స్వచ్ఛంద రక్తదానానికి ముందుకు వచ్చి ప్రాణదాతలు కావాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో కాసర్ల శ్రీకాంత్ సభ్యులు బ్లడ్ సెంటర్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు మండల అధ్యక్షుడిగా గుండ బాలకిషన్

**సూర్య, లింగంపేట్**



లింగంపేట్ మండల మున్నూరు కాపు మండల అధ్యక్షుడిగా గుండ బాలకిషన్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని కామారెడ్డి జిల్లా అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని మున్నూరు సంఘంలో ఏర్పాటు చేసిన మున్నూరు కాపు సంఘం సమావేశంలో మండల కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగిందన్నారు.మండల గౌరవ అధ్యక్షులు చేపూరి పోశెట్టి,ఉపాధ్యక్షులు కొలిమి రాములు భవానిపేట్,గాలం అంజయ్య లింగంపల్లి, పోకల మల్లయ్య ఐలాపూర్, ఆకుల రాజేందర్ కొర్పోల్,ఆకుల అనురాజ్ మెంగారం,సబ్బిడి అంజయ్య పోల్కంపేట్, నాయిని బాలరాజ్ కోమటిపల్లి, ఆకుల సాయిరాం పోతాయి పల్లి, ఆలుగడ్డల సుభాష్ బాణాపూర్,తోట పరంధాములు శెట్పల్లి సంగారెడి ,ప్రధాన కార్యదర్శులు నస్కంటి కాంతం ముస్తాపూర్, గోని లింగం శెట్పల్లి, ఆకుల పోచయ్య శెట్పల్లి సంగారెడ్డి,దివిటి కిష్టయ్య పోల్కంపేట్, సలహాదారులుగా కొల్ల బాలరాజ్ సూరాయిపల్లి, కొట్టంల స్వామి ఐలాపూర్, ఏశాల సత్యం కొండాపూర్, గాండ్ల భాగయ్య జల్దిపల్లి,మాసుల శ్రీనివాస్ మోతే, అనుమాల రవీందర్ లింగంపల్లి, బిట్ల సంతోష్ షెట్పల్లి సంగారెడ్డి,నస్కంటి కాశిరాం ముస్తాపూర్,చెంగుల సాయిలు కొర్పోల్ అందరూ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షుడు గుండ బాల్ కిషన్ మాట్లాడుతూ మున్నూరు కాపు సమస్యలపై స్పందిస్తూ ఎప్పుడు అందుబాటులో ఉంటు మున్నూరు సంఘం కార్పొరేషన్ ఏర్పాటు చేయడం కోసం పోరాడుతానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల మున్నూరు సంఘం పెద్దలు యువకులు పాల్గొన్నారు.

## నేడు రెంజల్ మండలానికి ఎమ్మెల్యే రాక

**సూర్య రెంజల్**

నేడు రెంజల్ మండలంలో పలు అభివృద్ధి శంకుస్థాపన, ప్రారంభోత్సవాలకు మాజీమంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి రానున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ మోబిన్ ఖాన్ తెలిపారు. శుక్రవారం రోజున మండలంలోని అంబేద్కర్ నగర్ గ్రామ పచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన , మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో చెక్కుల పంపిణీ, రైతు వేదికలో బూత్ మరియు ఇందిరమ్మ కమిటీ సమావేశంలో, దండిగుట్ట గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభోత్సవం కార్యక్రమాలను ఎమ్మెల్యే చేయనన్నట్లు తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి మండలంలోని అధికారులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొననున్నారు.

## రెండు బైకులు డి వృద్ధుడి మృతి

**సూర్య కామారెడ్డి క్రైమ్**



కామారెడ్డి జిల్లా కేంద్రంలో శివారులో క్యాసంపల్లి చౌరస్తా వద్ద రెండు బైకులు ఢీకొన్నాయి. ఈ సంఘటన గురువారం మధ్యాహ్నం జరిగింది ఈ ప్రమాదంలో పల్సర్ బైకు టీవీఎస్ ఎక్సెల్ బైకు అతివేగంతో ఢీకొట్టడం తోకుర్మా మల్లయ్య (67) వృద్ధుడు సంఘటన స్థలంలోని మృతి చెందాడు. ఇతడు దోమకొండ మండలానికి చెందిన లింగుపల్లి గ్రామానికి చెందిన వాడని పోలీసులు గుర్తించారు.ప్రమాదానికి కారకుడైన బైక్ మీద ఉన్న వ్యక్తి ఆపకుండా వెళ్లిపోయినట్లు స్థానికులు పోలీసులకు బండి నెంబర్ తో సహా ఫిర్యాదు చేశారు. మరణించిన వృద్ధిడి వివరాలు తెలియాల్సి ఉంది పోలీ సులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కామారెడ్డి పట్టణ పోలీసులు తెలిపారు.

## రైతు భరోసా సర్వేను పరిశీలించిన తహసీల్దార్ అల్లం మహేందర్ కుమార్

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలంలోని అన్న సాగర్ గ్రామంలో రైతు భరోసా సర్వేను గురువారం సాయంత్రం తహసిల్దార్ అల్లం మహేందర్ కుమార్ పరిశీలిం చారు ఎల్లారెడ్డి మండలంలో ఇప్పటివరకు ఎనిమిది గ్రామాలలో రైతు భరోసా పూర్తి చేశారని వ్యవసాయ శాఖకు చెందిన అసిస్టెంట్ ఏ ఈ ఓ లు, రాజా గౌడ్, ముఖిత్, రవీందర్లు తాసిల్దార్ అల్లం మహేందర్ కుమార్ వివరించారు రైతు భరోసా పై ఇంకా సర్వే జరుగుతున్నట్లు వారు వివరిం చారు ఏవో రాజ గౌడ్ బృందం అన్నాసాగర్ మరియు మత్తడ్పల్లిని సర్వే చేస్తున్నట్లు , ఏఈఓ సతీష్ టిం ,కొట్టాల్ కుర్దు జాన్కంపల్లిని సర్వే చేస్తున్నట్లు, ఏఈఓ ముఖిద్ టీం బిక్కనూర్ శివాపూర్, లో రైతు భరోసా పై సర్వే చేస్తున్నట్లు తెలిపారు ఈ సర్వే వివరాలను అడిగి తెలుసుకొని ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాలని తహసిల్దార్ అల్లం మహేందర్ కుమార్ అన్నారు ఆయన అన్నారు మాట్లాడుతూ రైతు భరోసా సర్వే లో అర్హులైన వారినీ ఎంపిక చేయాలని వ్యవసాయ శాఖ ఏ ఈవో లకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ అల్లం మహేందర్ కుమార్ తో పాటు సీనియర్ అసిస్టెంట్ వాణి, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ప్రారంభమైన ఎమ్మెల్యే మదనన్న కబడ్డీ టోర్నమెంట్.

**- ముఖ్య అతిథులుగా డిఎస్పి శ్రీనివాసులు ఆర్డిఓ మన్నే ప్రభాకర్**

**సూర్యఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రం లో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం పక్కన సత్యం టౌన్షిప్ (వెంచర్) లో నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మదన్ అన్న కబడ్డీ పోటీల ను ముఖ్య అతిథులుగా ఆర్డిఓ మన్నె ప్రభాకర్, డీఎస్పీ శ్రీనివాసులు, మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రాం రెడ్డి ప్రారంభిం చారు ఎల్లారెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ ఆధ్వర్యంలో జరుగుతున్న కబడ్డీ పోటీలను ఆయన దగ్గరుండి పర్యవేక్షిం చారు.ఈ సంద్భంగా పలు వురు నాయకులు, మాట్లాడుతూ ఎల్లారెడ్డి మండలంలో కబడ్డీ పోటీలు ఎమ్మెల్యే మదన్ మోహన్ గారి అదేశాల మేరకు ఎన్నడూ లేని విధంగా, కుడుముల సత్యనారాయణ నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలు జిల్లాస్థాయిని తలపించేలా ఉన్నాయన్నారు. మదనన్న టోర్నమెంట్ కబడ్డీ పోటీలలో ఎల్లారెడ్డి మండలంలోని 56 టీంలు పాల్గొ నడం ఎంతో గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అతిథులు, కార్యకర్తలు, కబడ్డీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దొంగతనానికి ప్రయత్నించ్చిన యువకులను పట్టుకునేందుకు పోలీసుల ప్రయత్నం

**సూర్య కామారెడ్డి క్రైమ్**



దోమకొండ బిక్కనూర్ రాజంపేట మండలంలోని ఆయా గ్రామాల పరిధిలలో దోమకొండ బికనూర్ రాజంపేట మండలాలలోని ఆయా గ్రామాల పరిధిలో మహిళల మెడల నుంచి బంగారు గొలుసులు దొంగ తనాలకు ఎక్కించిన గుర్తుతెలియని వ్యక్తులు వారిని పట్టుకునేందుకు భిక్కనూరు సిఐ కుమార్ దోమకొండ ఇంచార్జ్ ఎస్ ఐ ఆంజనేయులు రాజం పేట ఎస్సై పుష్పరాజ్ ఆధ్వర్యంలో ప్రత్యేక టీమ్లు ఏర్పాటు చేసి వారిని పట్టుకోవడానికి సీసీ కెమెరాలు పరిశీలన రోడ్డు గుండా వెళ్లే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నామని వారు తెలిపారు.

## ఒలింపిక్ చైర్మన్ వాలీబాల్ కిట్టు అందచేత

**సూర్య ఇందూర్**



డిచ్ పల్లి మండలం డిచ్ పల్లి తాండ రాథోడ్ యూత్ సభ్యులకు జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు ఈగ సంజీవ్ రెడ్డి యూత్ సభ్యులకు వాలీబాల్ మరియు నెట్ కిట్టు ను అందచేశారు. ఈ సందర్భంగా ఒలింపిక్ అధ్యక్షులు యూత్ సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ యువత పెడదారిన పట్టకుండా యువకులు క్రీడాలా పై ఆసక్తి కనబర్చాలని ఎటు వంటి చెడు వ్యాసనాలకు, మరియు ఆన్లైన్ ఆటలకు అలవాటు పడవద్దని సూచించారు. అలాగే వారి తల్లి తండ్రులు కూడా ప్రోత్సాహించాలని మరియు గ్రామ పెద్దలు, రాజకీయ నాయకులు క్రీడాలను, క్రికారులను ప్రోత్సాహించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఒలింపిక్ ఉపాధ్యక్షులు గాధరి సంజీవరెడ్డి, తాండ యువకులు గద్దర్, గణేష్, యూత్ సభ్యులు నితిన్, అనిల్, సిద్ధు, దినేష్, సందీప్, అర్జున్, గణేష్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.